క్లుప్తంగా

హెచ్‌ఎంపై ఉన్నతాధికారికి ఫిర్యాదు

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థినిపై చేయి చేసుకున్న మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మగూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల హెచ్‌ఎంపై ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. 10రోజుల క్రితం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న హర్షప్రియను హెచ్‌ఎం అకారణంగా దూషించడంతో పాటు మెడలపై కొట్టింది. ఈమేరకు విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు హెచ్‌ఎంతో వాగ్వాదానికి దిగారు. విద్యార్థిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందించారు. కాగా హెచ్‌ఎం తీరుపై ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఉన్నతాధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై జిల్లా గిరిజన శాఖ అధికారి ఎర్రయ్యను వివరణ కోరగా పూర్తిస్థాయిలో విచారణ చేసి, తప్పు ఉంటే సదరు హెచ్‌ఎంపై చర్యలు తీసుకుంటామన్నారు.

కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోని స్నేహ నగర్ ట్వింకిల్ స్టార్ హైస్కూల్ సమీపంలో గల గ్రీన్‌ల్యాండ్ ఆవరణలో నాటిన హరితహారం మొక్కలు, దాని చుట్టూ ఏర్పాటు చేసిన స్తంభాలు, ఫెన్సింగ్ తొలగించగా మున్సిపల్ ఏఈ బోడ సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దుగ్గి గోపాల్ అనే వ్యక్తిపై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ వై.సతీష్ బుధవారం తెలిపారు.

9నుంచి గ్రామాల్లో సోషల్ ఆడిట్

మరిపెడ రూరల్: ఈనెల 9వ తేదీ నుంచి మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పథకంపై సోషల్ ఆడిట్ చేపట్టనున్నట్లు స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్‌ఆర్‌పీ) నర్సయ్య బుధవారం తెలిపాడు. మండలంలోని 44 గ్రామ పంచాతీలలో నవంబర్ 1, 2020 నుంచి మార్చి 31, 2023 వరకు గ్రామాల్లో రూ.18కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై ఆడిట్ చేయనున్నట్లు తెలిపారు.

సన్మానం



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేవరం ప్రకాష్ రెడ్డిని మండలంలోని ఆయన స్వగ్రామం జంగిలిగొండలో బుధవారం కేవుల తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేవుల తండ గ్రామ అధ్యక్షుడు అజ్మీరా మహేష్ మాట్లాడుతూ.. మురళీనాయక్ విజయంలో ప్రకాష్ రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు.

ఏళ్లు గడిచినా బిల్లు ఇవ్వలేదు

మరిపెడ రూరల్: ఏళ్లు గడిచినమరుగు దొడ్డి బిల్లు ఇవ్వడం లేదని మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామానికి చెందిన దంపతులు బల్లెపల్లి ఉమాసైదులు ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ.. 2018లో మరుగుదొడ్డికి దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తమకు మరుగుదొడ్డి బిల్లు మంజూరు చేయాలని దంపతులు వేడుకున్నారు.

అనాథ పిల్లలకు బియ్యం వితరణ

కురవి: మండల కేంద్రంలోని మసీదులో ఉంటూ చదువుకుంటున్న అనాథ పిల్లలకు సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌పాషా 25కేజీల బియ్యం, 5కేజీల మంచినూనె బుధవారం అందజేశాడు.

చెత్త తొలగింపు

దంతాలపల్లి: మండల కేంద్రంలోగల చెరువు దగ్గర రైతులు నడిచే రోడ్డు పక్కన నర్సరీ, డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజలు, రైతులు నడిచే రోడ్డు పైకి విపరీతమైన చెత్త చేరడంతో అటుగా వెళ్లే బాటసారులు, రైతులపై పలుమార్లు కోతులు, కుక్కలు దాడి చేశాయి. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో స్పందించిన సర్పంచ్, కార్యదర్శి బుధవారం సిబ్బందితో చెత్త తొలిగించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

భానాపురం : అంకితభావంతో పని చేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని ఎస్సై మాధవ్ అన్నారు.ఈ మేరకు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బుధవారం హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్‌శాఖలో హోంగార్డుల సేవలు అభినందనీయమైనవని అన్నారు. ప్రజలకు సేవలు అందించడంలో హోం గార్డుల పాత్ర కూడా కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ కుమారస్వామి, పీసీ రమేశ్, సుమన్, రవీందర్, హోంగార్డులు ఎర్రయ్య, రమేశ్, ఈశ్వరయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు పాటుపడాలన్నారు. ఆనాడు అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడం ద్వారానే ఈ రోజు అన్నివర్గాల ప్రజలకు రాజకీయ, విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో సముచితస్థానం కలుగుతుందన్నారు. అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం అన్నారు. భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి, తత్వవేత్త, న్యాయవాది, రాజకీయవేత్త, అణగారిన, మానవ హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన పోరాట యోధుడు అంబేడ్కర్ అని కొనియాడారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు, జెడ్పీటీసీలు



మహబూబాబాద్ రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న న్యాయవాదులు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు



నెల్లికుదురు: ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో..



మహబూబాబాద్ రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వెన్నం శ్రీకాంత్ రెడ్డి



మహబూబాబాద్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న డీఈ విజయ్‌కుమార్



బయ్యారం: నివాళులర్పిస్తున్న నాయకులు



దోర్నకల్‌లో ..



కురవి: సీపీఐ కార్యాలయంలో..



గార్ల: నివాళులర్పిస్తున్న ఎస్సై వెంకన్న, నాయకులు



గూడూరులో..



కొత్తగూడ: నివాళులర్పిస్తున్న ఆదివాసీ ఉద్యోగులు



నర్సింహులపేటలో..



కేసముద్రం: నివాళులర్పిస్తున్న నాయకులు



దంతాలపల్లిలో..



మరిపెడలో..



పెద్దవంగరలో..

వాటర్ ప్యూరిఫయర్ బహూకరణ

మహబూబాబాద్ రూరల్: ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఐడీబీఐ) మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కోర్టుకు బుధవారం వాటర్ ప్యూరి ఫయర్ బహూకరించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ మాట్లాడుతూ.. కోర్టుకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఐడీబీఐ బ్యాంకు బాధ్యులు వాటర్ ప్యూరిఫయర్ బహూకరించటంపై వారిని అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, బార్ జిల్లా కోర్టు పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షుడు దేశబోయిన వెంకటస్వామి, జీపీ కొంపల్లి వెంకటయ్య, ఏజీపీ ఆనంద్ కుమార్, ఐడీబీఐ బ్యాంకు మేనేజర్ అనిల్ కుమార్, న్యాయవాదులు మేక సురేష్ రెడ్డి, జీవై.గిరి, మామిడాల సత్యనారాయణ, దర్శనం రామకృష్ణ పాల్గొన్నారు.



ప్యూరి ఫయర్ బహూకరణలో పాల్గొన్న జడ్జి చంద్రశేఖరప్రసాద్, బ్యాంకు అధికారులు

బాధిత రైతులకు అండగా కాంగ్రెస్



తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న శంతన్ రామరాజు

మహబూబాబాద్ రూరల్: మిచాంగ్ తుపానుతో నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు భరోసా ఇచ్చారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామ శివారులో అకాల వర్షంతో నష్టం జరిగిన వరి కల్లాలను, కోతకొచ్చిన వరి పంటలను బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు ధైర్యం చెప్పాడు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంశెట్టి ఉప్పలయ్య, ప్రేమ్‌సాగర్ రామరాజు, సారయ్య, గంగాధరి బాలరాజు, జాన్ విక్టర్, అలువాల వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని ధర్నా

దోర్నకల్: తమ తండాకు వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వార్డు కౌన్సిలర్ జర్పుల వీరన్న ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. రోడ్డు పనులు ప్రారంభించి వదిలేయడం, వర్షంతో రోడ్డంతా బురదమయమవడంతో తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారంటూ తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డోర్నకల్, ఖమ్మం రహదారిలోని ఎస్సీ, బీసీ కాలనీలో రోడ్డుపై బైటాయించి ఆందోళన చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. రోగులతో ఆస్పత్రికి వెళ్లే వాహనాలతోపాటు నూజివీడు నుంచి కురవికి వెళ్తున్న పెళ్లి బస్సు, అనేక కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు రెండు గంటలకు పైగా నిలిచాయి. ఎస్సైలు ఝాన్సీ, సంతోష్‌రావు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు సర్దిచెప్పి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



తండావాసుల ఆందోళనతో స్తంభించిన ట్రాఫిక్

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న గౌని ఐలయ్య

నెహ్రూసెంటర్: మిచాంగ్ తుపాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ.. వరి, మిర్చి, మొక్కజొన్న ప్రధానంగా వర్షానికి పంటలు నేలమట్టమయ్యాయన్నారు. రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గుజ్జు దేవేందర్, అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీశ్, పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కార్యదర్శులు బోనగిరి మధు, భట్టు చైతన్య పాల్గొన్నారు.

మిచాంగ్ ప్రభావం.. రైతన్న ఆగమాగం

మిచాంగ్ తుపాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో వరి, మిరప, మొక్కజొన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది. మంగళవారం రాత్రంతా కురిసిన వర్షంతోపాటు పెను గాలులు వీయడంతో మిరప చెట్లు, వరి పంట నేలవాలింది. వరి మల్లు, మిరప తోటలలో భారీగా వర్షపు నీరు నిలిచింది. వరి కోతలు పూర్తైన మదుల్లో వరిపంట నీట మునిగింది. మిరప తోటలు కాపుకు సిద్ధంగా ఉన్న దశలో పంటలు దెబ్బతినడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కేసముద్రం మండలంలో రాత్రి నుంచి 65.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. - సాక్షి నెట్‌వర్క్



నర్సింహులపేట: నీటిలో పూర్తిగా తడిసిన వరి మెదలు



కురవి: బంచరాయితండాలో నేలవాలిన వరిని చూపిస్తున్న రైతు దేవేందర్



బయ్యారం: నేలవాలిన వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ రాంజీ



దోర్నకల్: చాప్లాతండాలో మిరపతోటలోకి చేరిన వరద నీటిని చూపుతున్న రైతు శంకర్



మహబూబాబాద్ రూరల్: దామ్యతండాలో నేలవాలిన వరి పైర్లను చూపిస్తున్న రైతులు



గార్ల: నేలవాలిన మిర్చి తోటను చూపుతున్న మహిళా రైతు



బయ్యారం: తడిసిన వరిని చూపుతున్న రైతు



కేసముద్రం: ఉప్పరపల్లిలో తడిసిన ధాన్యం ఎత్తుతున్న రైతు



గార్ల: సీతంపేటలో నేలకొరిగిన విద్యుత్‌స్తంభం

ప్రజలను హడలెత్తిస్తున్న వానరాలు

గార్ల: గార్ల పట్టణంలో వానర సైన్యం ప్రజలను హడలెత్తిస్తున్నాయి. తలుపులు తెరిచి ఆదిమరిస్తే చాలు, కోతులు ఇళ్లలో చొరబడి వండిన వంటకాలు ఎత్తుకెళ్లి తింటూ, నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. నిత్యావసర సరుకులు బజారుకు వెళ్లి తెస్తుంటే, మనుషుల మీదికి ఎగబడి తింటున్నాయి. కోతుల దాడికి ఆస్పత్రికి ప్రతీ రోజు ఒక్కరిద్దరు వైద్యం కోసం వస్తున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గార్లలో కోతుల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపై సంచరిస్తున్న వానరాల గుంపు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్ :
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
వి. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646